సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 30 । ఏప్రిల్ । 2023



పాఠశాల వార్షికోత్సవం

నర్సీపట్నం: ఎగ్జామినేషన్స్ రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డి వెంకునాయుడుపేట ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు.



బాల సదనానికి వాషింగ్ మెషీన్

కశింకోట: బాల సదనానికి కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి వాషింగ్ మెషీన్ సమకూర్చారు. విద్యార్థుల కష్టాలు తీరనున్నాయి.



లబ్ధిదారుల్లో సంతృప్తి

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మించుకుని ఉంటున్న వారంతా చాలా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు.

6లో

న్యూస్‌రీల్

మెయిన్స్‌లో మెరిశారు





కాళ్ల లక్ష్మీసూర్య, రత్నహర్ష



పీలా తేజశ్రీ

మాడుగుల రూరల్/చోడవరం రూరల్/అనకాపల్లి టౌన్: జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు రాణించారు. మాడుగుల మండలం కె.జె.పురం గ్రామానికి చెందన కాళ్ల లక్ష్మీసూర్య ఓబీసీ కేటగిరిలో 14 వ ర్యాంకు సాధించాడు. ఓపెన్ కేటగిరిలో 94 వ ర్యాంకు దక్కించుకున్నాడు. లక్ష్మీసూర్య తల్లిదండ్రులు కాళ్ల చిన అప్పలనాయుడు, ఉదయశ్రీ రైతు కుటుంబానికి చెందిన వారు. చోడవరం మండలంలోని గోవాడ గ్రామానికి చెందిన పీలా రత్న హర్ష జనరల్ కేటగిరీలో 838వ ర్యాంకును, ఓబీసీ విభాగంలో 140వ ర్యాంకును సాధించాడు. హర్ష పీలా వరాహ భూలోకనాయుడు, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు. అనకాపల్లి నారాయణ కళాశాల విద్యార్థిని పీలా తేజశ్రీ ఓపెన్ కేటగిరిలో తేజశ్రీ 225 ర్యాంకు దక్కించుకున్నారు. ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధిస్తానని చెప్పారు. ఆమె తండ్రి పీలా వెంకట అప్పారావు విశాఖ డెయిరీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

ఉత్తమ పాడి రైతు ఆళ్ల అప్పలనాయుడు



కశింకోట: మండలానికి చెందిన ఆళ్ల అప్పలనాయుడుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పాడి రైతు పురస్కారం లభించింది. డాక్టర్ సి.కె.రావు ఎండోమెంటు ట్రస్టు అందించిన ఈ అవార్డును రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు విజయవాడలో శనివారం ప్రదానం చేశారు.

రైతు ఖాతాలో రూ.47 వేలు మాయం

రావికమతం: మేడివాడ గ్రామానికి చెందిన రైతు రావి కొండారావు బ్యాంకు ఖాతా నుంచి రూ.47 వేలు కాజేయడంతో ఆయన సైబర్ క్రైం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కొండారావుకు చోడవరం సుగర్ ఫ్యాక్టరీ నుంచి రావాల్సిన బకాయి రూ.47 వేలు 10 రోజుల క్రితం ఆయన ఖాతాలో జమ అయ్యింది. ఆ మొత్తం తీసుకునేందుకు ఆయన శనివారం బ్యాంకుకు వెళ్లగా ఖాతాలో సొమ్ములు లేవని చెప్పారు. వేలిముద్ర, ఆధార్ కార్డు ఆధారంగా ఎవరో సొమ్ము తీసేశారని ఆ రైతుకు వివరించడంతో ఆయన కంగు తిని రావికమతం పోలీసులను ఆశ్రయించారు. దీంతో బ్యాంకు బుక్ తీసుకుని ఆయన ఎక్కడెక్కడికి వెళ్లిందీ పోలీసులు విచారిస్తున్నారు.

బి.కింతాడ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం దండుమనాయుడు

దేవరాపల్లి: మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో బోయిలకింతాడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 5వ తరగతిలో ప్రవేశానికి జరిగిన పరీక్షలో గేదెల జయరాంకు జిల్లా స్థాయిలో 4వ ర్యాంక్, బుగత మౌళీ 16వ ర్యాంక్, తాటికొండ కీర్తన 21వ ర్యాంక్, మజ్జి యామిని 47వ ర్యాంక్, తుంపాల ఆదిత్య, తుంపాల రోహిణి 52వ ర్యాంక్, పేకేటి ఇందులేఖ77వ ర్యాంక్ సాధించారని స్థానిక ప్రధానోపాధ్యాయుడు కె.దండుమనాయుడు తెలిపారు.

ప్రగతి వారధి

- శారదానదిపై రూ.15 కోట్లతో గవరవరం వంతెన నిర్మాణం పూర్తి
- ఎనిమిదేళ్ల నాటి సమస్యకు పరిష్కారం
- రెండు నియోజకవర్గాల ప్రజలకు తీరిన రహదారి కష్టాలు
- నేడు వంతెనను ప్రారంభించనున్న వైవీ సుబ్బారెడ్డి



శారదానదిపై నిర్మించిన గవరవరం వంతెన

చోడవరం: ఎనిమిదేళ్ల నాటి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన గవరవరం వంతెన పనులు గత మూడేళ్లలో శరవేగంగా జరగడంతో ప్రజల కష్టాలు తీరాయి. 60 గ్రామాల ప్రజలకు ప్రధాన రహదారి ఏర్పడింది. సుమారు రూ.15 కోట్లతో నిర్మించిన వంతెన పనులు పూర్తి కావడంతో ఈనెల 30వ తేదీన ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, వరదల కారణంగా 2015లో చోడవరం మండలం శివారు గవరవరం వద్ద శారదానదిపై ఉన్న వంతెన కూలిపోయింది. చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన గ్రామాలను అనుసంధానం చేస్తూ ఈ వంతెన ఉండేది. చోడవరం, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాలకు చెందిన 60 గ్రామాలకు ఈ వంతెనే ప్రధాన రహదారి. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో వంతెన కూలిపోవడం వల్ల పక్కనే బోయిలకింతాడ మీదుగా 20 కిలోమీటర్ల దూరం అదనంగా ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణించాల్సి వచ్చేది. కూలిపోయిన వంతెన స్థానంలో కొత్తగా వంతెన నిర్మించడానికి తీవ్ర జాప్యం జరిగింది. కూలిపోయిన మూడేళ్ల తర్వాత 2018లో వంతెనకు రూ.8 కోట్ల నిధులు మంజూరు చేస్తే ఆ నిధులు సరిపోక పనుల్లో జాప్యం ఏర్పడింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక 2019లో మరో రూ.7 కోట్లు కేటాయించి మొత్తం రూ.15 కోట్లతో వంతెన నిర్మాణానికి టెండర్లు పిలవడం, పనులు ప్రారంభించడం జరిగింది. అయితే కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా మొదట్లో నిర్మాణంలో కొంత జాప్యం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ఇటీవల ఈ వంతెన విషయాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పనులు జోరందుకున్నాయి. వాతావరణం కూడా కలిసి రావడంతో నది మధ్యలో సుమారు 155 మీటర్ల పొడవైన వంతెనను నిర్మించారు. వంతెనకు రెండు వైపులా అప్రోచ్‌రోడ్డు పనులు కూడా పూర్తి చేశారు. అప్రోచ్ రోడ్డుకు ఫిల్లింగ్ పనులు కూడా జరగడంతో సిమెంట్ రోడ్డు, అనుబంధంగా తారురోడ్డు వేశారు. సుమారు ఎనిమిదేళ్ల తర్వాత సర్వాంగ సుందరంగా నిర్మించిన వంతెన ప్రారంభం కానుండడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్య తీరింది: ధర్మశ్రీ

ఈ ప్రాంత ప్రజల చిరకాల సమస్య పరిష్కారమై ఆదివారం వంతెనను ప్రారంభించనున్న సందర్భంగా చోడవరం నుంచి గవరవరం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వ విప్ ధర్మశ్రీ చెప్పారు. టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారావు ఈ వంతెన ప్రారంభించనున్నారని, ఆయనకు ఘనస్వాగతం పలకడంతోపాటు ప్రారంభోత్సవ వేదిక వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ర్యాలీలో కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వంతెన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, ఎంపీ బి.వి.సత్యవతి పాల్గొంటారన్నారు.

జనం నమ్మకం జగన్



ఎం. కోడూరులో వృద్ధురాలికి సంక్షేమ లబ్ధి వివరిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



బుచ్చెయ్యపేట మండలం బంగారుమెట్టలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న విప్ కరణం ధర్మశ్రీ

- జిల్లాలో వైఎస్సార్‌సీపీకి 82 శాతం మంది ప్రజల మద్దతు
- 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి అపూర్వ స్పందన

చోడవరం: వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో పూర్తి మద్దతు ఉందని 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం ద్వారా మరోసారి నిరూపణ అయిందని ప్రభుత్వ విప్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ చెప్పారు. చోడవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీపుల్స్ సర్వేలో జిల్లాలోని 82 శాతం కుటుంబాలు వైఎస్సార్‌సీపీ వెంట ఉన్నట్టు తేలిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సంపూర్ణంగా మద్దతు పలికారని ధర్మశ్రీ చెప్పారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అనే నినాదంతో గ్రామాలన్నీ హోరెత్తుతున్నాయన్నారు. ప్రజలు వారి పిల్లల భవిష్యత్ కోసం ఎవరిని విశ్వసిస్తున్నారన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పేరునే దాదాపు అందరూ సూచించారన్నారు.

ఉద్యమంలా సాగిన కార్యక్రమాలు

మాడుగుల రూరల్: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగిందని, ఈ నెల 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పీపుల్స్ సర్వేలో 7 లక్షల మంది పార్టీ సైనికులు పాల్గొన్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన ఎం.కోడూరులో విలేకర్లతో మాట్లాడుతూ.. 1.45 కోట్ల కుటుంబాలను కలిసి వారి అభిప్రాయాలను సేకరించారని, జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా కోటి 10 లక్షల మిస్డ్‌కాల్స్ వచ్చాయన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతి పెద్ద పబ్లిక్ సర్వేగా ఇది నిలిచిపోతుందన్నారు. 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని విస్మరించారని, మేనిఫెస్టోలో పేర్కొన్న 98.5 శాతం హామీలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. ఈ విజయంతో ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు.

పెద్దేరు ఆధునికీకరణకు వచ్చే నెలలో టెండరు ఖరారు

- రూ 84.40 కోట్లతో పనులు చేపట్టనున్న నీటిపారుదల శాఖ
- పంట కాలువలను పరిశీలించి, రైతులతో మాట్లాడిన చీఫ్ ఇంజినీర్



యర్రబంద వద్ద పెద్దేరు కాలువను పరిశీలిస్తున్న ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుగుణాకరరావు

మాడుగుల/మాడుగుల రూరల్/రావికమతం: పెద్దేరు జలాశయం ఆధునికీకరణ పనులకు వచ్చే నెలలో టెండరు ఖరారు చేయనున్నట్టు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (ఉత్తర కోస్తా) ఎస్.సుగుణాకరరావు చెప్పారు. సీసీ లైనింగ్ పనులకు, అవసరమైన చోట మదుములు, అక్విడెక్ట్‌లు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.84.4 కోట్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చీఫ్ ఇంజినీర్ శనివారం పెద్దేరు జలాశయం, ఆర్ఎంసీ, రాచకట్టు పంట కాలువలు, డి.గొటివాడ ఆనకట్ట, వాటిపై శిథిలమైన అక్విడెక్ట్‌లు, శివారు ఆయకట్టు వరకు పంట కాలువలను పరిశీలించారు. రావికమతం మండలంలోని 10 కిలోమీటర్ల పొడవునా ఉన్న పెద్దేరు కుడి ప్రధాన కాలువను చీఫ్ ఇంజినీర్ పరిశీలించారు. ఆయకట్టు రైతులతో పంట కాలువల గురించి మాట్లాడారు. టెక్నికల్ శాంక్షన్ వచ్చిన అనంతరం వచ్చే నెలలో టెండరు ఖరారు చేస్తామని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాడుగుల, రావికమతం ఆయకట్టు రైతులతో జేడీపేటలో సమావేశమయ్యారు. పెద్దేరు ఆయకట్టు 15 వేల ఎకరాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు, సీసీ లైనింగ్ ఏర్పాటు చేయడానికి పంట కాలువలను పరిశీలించామన్నారు. సీసీ లైనింగ్ పనులను రెండు పంట కాలాల సమయంలో పూర్తి చేసే విధంగా రూపకల్పన చేస్తామన్నారు. ఆర్ఎంసీ పంట కాలువ 19 కిలోమీటర్ల మేర, రాచకట్టు పంట కాలువ 10.4 కిలోమీటర్ల వరకు సీసీ లైనింగ్ ఏర్పాటు చేసి శివారు ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామన్నారు. మాడుగుల, రావికమతం మండలాల ఆయకట్టు రైతులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా తాము కంటున్న కల ఫలించిందని, పెద్దేరు సాగునీరుతో తమ భూములు సస్యశ్యామలం అవుతాయని, బతుకులు బాగుపడతాయని చెప్పారు. చీఫ్ ఇంజనీర్ సుగుణాకరరావుతోపాటు ఇరిగేషన్ ఈఈ, డీఈ, జేఈలకు రైతులు మెమెంటో అందజేసి సత్కరించారు. ఎస్ఈ సూర్యకుమార్, ఈఈ త్రినాథరావు, డీఈలు వేణుగోపాలనాయుడు, బాల సూర్యం, జేఈలు భార్గవ కుమార్, సుధాకర్‌రెడ్డి, మల్లేశ్వరి, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

చివర ఆయకట్టుకూ సాగునీరు

మాడుగుల రూరల్: పెద్దేరు జలాశయం ఆధునికీకరణతో చివరి ఆయకట్టుకు సైతం సాగునీరు అందుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శనివారం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుగుణాకరరావు ఎం.కోడూరు గ్రామంలో ఆయనను కలిసి జలాశయం మ్యాపును ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ జలాశయాన్ని పూర్తి చేసి నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి రైతులకు అంకితం చేయగా.. నేడు వారి తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్టును ఆధునికీకరిస్తున్నారన్నారు.



మ్యాపును పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సుగుణాకరరావు

బీసీ సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం



హలో బీసీ.. చలో అనకాపల్లి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆర్.కృష్ణయ్య



సభకు హాజరైన బీసీ కులస్తులు

- ఇక్కడి పథకాలను దేశమంతా అమలు చేయాలి
- బీసీల అభ్యున్నతిని ప్రధాని పట్టించుకోకపోతే ఢిల్లీ ముట్టడిస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

అనకాపల్లి టౌన్: ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని, అందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూనుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డు పెంటకోట కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ కళిరెడ్డి మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం 'హలో బీసీ ...చలో అనకాపల్లి' బహిరంగ సభ జరిగింది. సభలో ఆర్.కృష్ణయ్య మాటాడుతూ.. సీఎం జగన్ మోహన్‌రెడ్డి బీసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఉన్నత చదువులు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఏపీకి దగ్గరగా ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు చేయడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులు చదువుకోగలుగుతున్నారన్నారు. దేశంలో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. బీసీల అభివృద్ధికి మోదీ కృషి చేయాలని, లేనిపక్షంలో ఢిల్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

50 ఏళ్ల కృషి ఫలితం : జాతీయ బీసీ సంఘాన్ని 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి వెనుకబడిన కులాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నట్టు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చదువులు, ఆస్తులు, నగదు, దుస్తులు సరిగా ఉండేవి కావని ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌గానే వాడుకునే వారని ఆయన చెప్పారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 6 వేల ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలను ఏర్పాటు చేయించడంతో సుమారు 6 లక్షల మంది చదువుకుంటున్నట్లు తెలిపారు. తొలుత విజయా రెసిడెన్సీ నుంచి పెంటకోట కన్వెన్షన్ హాలు వరకు భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గానరేష్ యాదవ్, రాష్ట్ర యువజన సంఘ అధ్యక్షుడు పిళ్లా నివాస్, విజయనగరం, విశాఖ, అనకాపల్లి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ సంక్షేమ సంఘం కమిటీల నియామకం

జిల్లా బీసీ సంక్షేమ సంఘం కమిటీలను నియమించారు. జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కాండ్రేగుల జగన్, యువజన సంఘం అధ్యక్షునిగా కోనేటి లోవరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా ఆళ్ల అనీల్ అప్పారావు, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా గొర్లి ప్రవీణ్‌కుమార్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా కాండ్రేగుల రాజ ఎన్నికయ్యారు. బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మెలిపాక దుర్గమ్మ, సంఘం చోడవరం ఇన్‌ఛార్జ్‌గా గొర్లి గణేష్, యలమంచిలి యువజ విభాగం అధ్యక్షునిగా నవీన్‌రాజ్, రాంబిల్లి మండల అధ్యక్షునిగా కండిపల్లి మురళీ, యలమంచిలి సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా కోరంగి పైడిరాజులు ఎన్నియ్యారు.

జగనన్న కాలనీ లబ్ధిదారుల్లో సంతృప్తి

కొరుప్రోలులో కలియతిరిగిన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

ఎస్.రాయవరం: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మించుకుని ఉంటున్న వారంతా చాలా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు. గృహ నిర్మాణ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని కొరుప్రోలు రెవెన్యూ పరిధిలోని మూడు లేఅవుట్లను శనివారం ఆయన పరిశీలించారు. అక్కడ నివసిస్తున్న వారి ఇళ్లలోకి వెళ్లి పరిశీలించి నిర్మాణ వ్యయం, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అద్దె ఇళ్లలో కాలం గడిపే తమకు స్థలమిచ్చి ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించారని, చాలా సంతృప్తికరంగా ఉందని లబ్ధిదారులు సరోజిని, వీరవేణి సమాధానం ఇవ్వడంతో కలెక్టర్ ఆనందించారు. గ్రామ శ్మశాన వాటిక వద్ద లేఅవుట్ మరో ప్రాంతానికి మార్చాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో నాడు -నేడు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లోపాలను సరిచేయాలని ఎంపీడీవో, ఏఈలను ఆదేశించారు. వెల్‌నెస్ సెంటర్‌తోపాటు స్థానిక చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు. పంచాయతీ నిధులు కేటాయించి, దాతల సహకారంతో చెరువు అభివృద్ధి చేయాలన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి లక్ష్మీపతి, గృహ నిర్మాణ శాఖ డీఈ పాత్రుడు, ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ శ్యామ్‌కుమార్, ఏఈ ప్రసాద్, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వాహణ అధికారి నాగలక్ష్మి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల ఇంజినీర్ దుర్గా శంకర్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మాతా గురునాథ్‌రావు, సర్పంచ్ కొరపాటి గోపాలం పాల్గొన్నారు.



కొరుప్రోలు జగనన్న కాలనీలో పరిశీలిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



తండ్రితో కలిసి కట్టుకున్న వాడిని కడతేర్చింది

పోలీసుల అదుపులో హతుడి భార్య, మామ

చోడవరం రూరల్: కన్నతండ్రి, మరికొందరి సహకారంతో కట్టుకున్న భర్తనే కడతేర్చిన భార్య దురాగతం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులకు చెందిన రుద్రాక్ష హరి విజయ్ తన భార్య ప్రీతితో కలసి స్థానిక మారుతీనగర్‌లో నివాసం ఉంటున్నాడు. చిన్నపాటి ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ కుటుంబపోషణ చేసుకుంటున్నాడు. వారితో పాటు ప్రీతి తండ్రి శంకరరావు కూడా ఉంటున్నాడు. ప్రీతి ప్రవర్తనపై భర్త విజయ్‌కు అనుమానం కలగడంతో వారి కాపురంలో కలతలు చోటుచేసుకున్నాయి. ఈ నెల 17న రాత్రి మామ శంకరరావు మరికొందరు కలసి హరి విజయ్‌తో మద్యం తాగించి.. ఆ మత్తులో ఉండగా అతనిని హతమార్చారు. ఇదంతా భార్యకు తెలిసే జరిగినట్టు సమాచారం. అదే రోజు రాత్రి మృతదేహాన్ని జి.మాడుగులకు తరలిస్తుండగా నాకాబందీ చేస్తున్న పాడేరు పోలీసులు వారిని ప్రశ్నించారు. తన భర్త గుండెపోటుతో బాధ పడుతున్నారని, స్వగ్రామానికి తరలిస్తున్నామని ప్రీతి చెప్పింది. అయితే పోలీసులు వారిని అనుమానంతో వెంబడించారు. ప్రాణం పోయిన హరి విజయ్‌ను జి.మాడుగుల వైద్యులకు చూపించగా.. వారు మృతుడు గుండెపోటుతో కాకుండా, ఊపిరి ఆడకుండా చేయడం వల్ల మరణించినట్టు స్పష్టం చేశారు. దీంతో భర్తను హతమార్చిందన్న అభియోగంతో కేసు నమోదు చేసి చోడవరం పోలీసులకు అప్పగించారు. చోడవరం సీఐ బి.శ్రీనివాసరావును ఈ కేసు గురించి వివరణ కోరగా భార్య ప్రీతి తన తండ్రితో కలసి హతమార్చినట్టు తేలిందని, కేసు పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. మృతుడి భార్య, మామ తమ అదుపులోనే ఉన్నారని, ఇతరుల ప్రమేయం పట్ల పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు.

వివాహిత అనుమానాస్పద మృతి

అత్తింటివారే చంపేశారని మృతురాలి కుటుంబీకులు ఫిర్యాదు

చోడవరం రూరల్: పట్టణంలోని లక్ష్మీదేవిపేటలో వివాహిత డొంకా అమ్మాజీ(20) శనివారం ఉదయం అనుమానాస్పద రీతిలో ఉరేసుకుని మృతి చెందింది. అత్తింటివారి కథనం మేరకు... స్థానిక కేశవస్వామి ఆలయం వద్ద టిఫిన్ బండి నడుపుకునే డొంకా గోవింద్‌తో కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామానికి చెందిన జామి సూర్యం, వెంకునాయుడుల కుమార్తె అమ్మాజీతో ఏడాది క్రితం వివాహమైంది. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటల సమయంలో అమ్మాజీ స్నానం చేయడానికి చెప్పి మేడపై గదిలోకి వెళ్లింది. ఎంత సేపయినా రాకపోయేసరికి ఆడపడుచు వెళ్లి చూడగా, గది తలుపు గడియ వేసి ఉంది. పిలిచినా సమాధానం లేకపోవడంతో ఇరుగుపొరుగు వారిని పిలిచి తలుపులు బలవంతంగా తెరచి చూస్తే ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుంది. వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ విషయమై అమ్మాజీ చనిపోయేంత పిరికిది కాదని, అత్తింటివారే చంపేశారని చోడవరం పోలీసులకు మృతురాలి కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. పెళ్లి సమయంలో కట్నం అడగకపోయినా తర్వాత వేధిస్తుండేవారని హతురాలు తమ వద్ద వాపోయేదని ఆరోపించారు. ఎస్ఐ బి.అప్పలనాయుడు కేసు దర్యాప్తు చేపట్టారు.



డొంకా అమ్మాజీ మృతదేహం

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ బైబిల్ తరగతులకు ఆహ్వానం, ప్రాథమిక పాఠములు నేర్పించబడును. మే 1st నుండి మే 15 వరకు, ప్రతిరోజు సాయంత్రం 6:30 గం॥ల నుంచి 8:30 గం॥ల వరకు. అడ్రస్ : మురళి నగర్ బ్యాంక్ స్ట్రీట్, విశాఖపట్నం. ఫోన్ : 98854 22348 [V-794506]

■ Caliber Education' Online English Communication Skills classes for all age groups. For details Contact 9390006358. [HA-29439]

COACHING CENTRE

■ SSC/BANK/RRB SI/CONSTABLES/ NDA Free Demo's - May 1st to 10th Separate Batches. SRK Academy, Dwarakanagar, 5th line, VSP. 8374173911, 9966353032 [S-756400]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 4283]

Real Estate

COMMERCIAL

■ 2 Acres Industrial Land For Lease with 12000 sqft shed, 80 hp power suitable for factory or godown at Yeleswaram, kakinada dist 7396443322 [HA-00891]

COMMERCIAL SPACE LEASE / RENT

■ Commercial Space available for Rent / Lease 1485 Sft + 1417 Sft = 2902 Sft @ 4th Floor, Navaratana Trade Centre, Beside Meghalaya Hotel. Contact TImings : 11 AM to 7 PM. Ph : 98491 23328, 63034 54266 [V- 17708]

■ Rent / Lease Best Business Location for Offices, Call Centres, Coaching Centres, Educational Institutes 12500 Sft. Total : 4 Floors (1,2,3,4) @ Suraj Towers, Ramatalkies road, Opp : Asilmetta Bus stop, Vizag. Cont : 98491 23328, 63034 54266, 93915 66555 [V- 17709]

FLAT FOR SALE

■ Three Bed Room Flats for sale Under Construction 1350 Sft. Area Ayodhya Nagar, Madhurawada, VSP. Ph : 99856 29565 [V- 775193]

■ Flat for sale 3 BHK 2400 Sft @ Rs.6999/- East Facing Madhavadhara VUDA Colony. Cont : 94409 77223, 94415 56746 [V- 1854]

■ RERA Approved / Brand New Flat For Sale @ PARADESIPALEM, Vizag. Ajanta Arcade, Marikavalasa, Paradesipalem Near Metro & Pollock International School 1315 Sft 2 BHK, 1 Car parking. Ph : 99661 21196, 93812 03466 [V-1851]

■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ కొత్త 2 BHK గాజువాక మరియు వేపగుంట with Car Parking, Generators- 41L, 2 BHK, కంచరపాలెం – 21L, 41L. Cont : 89779 99861, 95507 92290 [V-1820]

తాజా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

FLAT FOR SALE
SUJATHA NAGAR TEACHERS LAYOUT, 2 KM FROM BRTS ROAD
2 BHK-1120 Sft. (4 Yrs Old) EAST FACING, 3rd FLOOR WITH FALSE CEILING
Rate @ 31 Lakhs
Ph: 9866029485

FLATS FOR SALE
Flat for sale, East Facing 1350 Sft. Near Union Bank, P.M.Palem 2nd Bus Stop, Vizag.
93933 89389
98483 12619

■ గోపాలపట్నం యల్లపువాని పాలెం 20 అ॥ రోడ్డులో GVMC ప్లాన్ ద్వారా నిర్మాణంలో ఉన్న East Facing 3 BR / 2 BR Flats, కార్ పార్కింగ్, 80% SBI PNB Fin.తో అమ్మకానికి కలదు. ఫోన్ : 79975 83399 [V- 10506]

■ Ready to Occupy : 2BHK & 3 BHK Flats in PVR Luxury Avenue Apartments near Gayatri Engineering College, Astalakshmi Temple Back side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V- 10505]

■ 3 BHK, 1300 Sft., W/F, G/F, Lift & Car Parking Seethammadhara, Road Facing Flat Rs. 95 Lakhs, Negotiable. No Brokers. Ph : 98481 99401 [V- 10507]

■ 560 Sft. 2 BHK E/F, Two Wheeler Parking 9 Ft. Road. Backside of GVMC Board School Harijan Street Allipuram. Ph : 91215 38353. At Lowest Price [V- 5670]

■ సిరిపురం VIP రోడ్‌లో 1BHK ఫ్లాట్ రూ.29లక్షలకే అమ్మకం. N/F, గ్రౌండ్ ఫ్లోర్, 2 వీలర్ పార్కింగ్, పాన్టలూన్ వెనుక. ఫోన్ : 88941 99419 [V- 10469]

■ New East Facing BHK 1440 Sft Flats For Sale (Individual Floor) Near NAD. Ph : 97056 99402, 81211 94944 [V- 10454]

■ 3 BHK E/F 1750 Sft. 5th Floor Kommadhi Gayatri College, 1 BHK 600 Sft N/F Tagarapuvalasa, Nr. NH-5, 5th Floor. Ph : 98481 99093, 98491 57288 [V- 5690]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2 BHK E/F, W/F, Nr. Sujathanagar, Very Close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10379]

■ Free Furniture, Less price, More Amenities with Luxury Living, Gated Community Apts @ Gajuwaka. Ready to Move. Ph : 92466 44108 [V- 4282]

■ 1750 sft Ready to Occupy P.M. Palem 1st bus stop. 1125 & 1065 sft lost bust stop. 9440129192, 9615566666. [C-1161215]

■ 2 BHK EAST FACE 7 Yrs Old 960 SFT Cupboard / Carparking bakkanapalem 33L ph : 9398286413 [HA-752]

■ 1475sft ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఎండాడ కావలసిన వారు సంప్రదించండి. 8885252404. [C-784714]

FOR SALE

■ విజయనగరం జిల్లాలో తాటిపూడి దగ్గర తారురోడ్డుకు ఆనుకొని కొబ్బరితోట, మామిడి తోట, సెంట్లులో అమ్మకమునకు కలదు. సెల్: 9440193463, 9550329507 [S-1156440]

■ Sale- Flat-3 BHK Duplex Penthouse Furnished, Sea Facing, Total Area - 3000 Sqft. Beach Road Ph No- 9542352229 / 9437189609 [WB-369]

HOUSE FOR SALE

■ N/E Corner 2 Floors + Pent House 222 Sq. Yds; 8 BHK, 3 Shop Car Parking, 50K Rents, Kapparada, Kancharapalem, Ph : 93931 01278, 80744 36484 [V- 10411]

■ పెందుర్తి సరిపల్లి భాష్యం స్కూల్‌కి 200 మీ॥ దూరంలో W/Road North Entrance. 110 చ॥గ॥ G+1 Ready to Move అమ్మకంనకు కలదు. ఫోన్ : 92478 18207, 96421 83777 [V- 10467]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V- 780428]

■ విజయనగరం లోకల్ మున్సిపల్ కార్పొరేషన్ వుడా స్థలంలో 2BHK HOUSE @ 25 lakhs 90% లోన్ కలదు. 93918 73337 [S-1201695]

LAND FOR SALE

■ 33 సెంట్లు 40 అడుగుల రోడ్డు లేఅవుట్ ఆనుకొని ఉన్నది. కొరాడ గ్రామం, పద్మనాభం మండలం, హైవేకి 4 కి.మీ. దూరంలో. ఫోన్ : 62811 62787 [V- 4213]

■ 1.30 Acre Land, 40Ft BT Road, Land Atached to Layout @ Korada, Padmanabha Mandal 4 km to Highway. Ph : 94929 31969, 90326 30254 [V-4250]

LEASE / RENT

■ 800 sq.yds area lease shops with open space suitable for automobile workshop / godown / marble shop at siva sai maruti care, opp sivaji nagar, nh-16, kummaripalem. 9640521513 [G-6772]

■ 3floor building for lease/rent suitable banks / offices / hospital / hostels, beside r.k hospital near mee - seva chinnagantyada, gajuwaka. 9640521513 [G-6769]

PLOT FOR SALE

■ Iconic Infra (HYD) విజయవాడ హైవే @ చౌటుప్పల్ RRR దగ్గరలో HMDA లేఔట్ & సాగర్ హైవే ఫేసింగ్ యాచారం DTCP ప్లాట్లు Nr. ఫార్మా సిటీ. ఫోన్ : 9154102338 [HA-10828]

■ Pendurthi Janachaitanya Layout, Near Railway Station. 30x60=200 Sq.yds. East, 30x59=195 Sqyds. West. Ph : 94401 08869 [V- 5906]

■ 788 sq yds plot for sale (2nd bit from main road) suitable for appts/ commercial complex / hotel / function hall at sai priya layout (vuda approved) achutapuram junction towards yelamanchili road, west facing 33feet road. 9640521513 [G-6770]

■ VUDA Approved Land 357 Sqyds 13KM from Pendurthi Jn. Towards Sabbavaram North & West 40 Feet Road. Price 35,000/- per Sqyd. Ph : 96424 06518 [V- 776929]

■ దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి 2KM దూరంలో వెదుళ్ళనరవలో ఇళ్ళ మధ్య 150 చ॥గ॥. N/F, ఉత్తరం, పడమర 40 అడుగుల రోడ్డు (30x45), 17000/- Sqyd. సెల్ : 98499 48037 [V- 622]

■ కమర్షియల్ లంకెలపాలెం హైస్కూల్ పక్కన 455 చ॥గ॥ స్థలం కలదు. R.K.శివానిలో 60 అ॥ రోడ్డు, 200 చ॥ గ॥ ఉడా ప్లాటు కలదు. సంప్ర : 81213 99496 [V- 2342]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 12 లక్షలకే 1 BHK Flat @ అచ్యుతాపురం. ఫోన్ : 88852 87788 [V- 794510]

■ 5 లక్షలకే 111 చ॥గ॥లు GVMC 77వ వార్డులో స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో ప్లాట్స్ అమ్మకానికి కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, EMI కలదు. ఫోన్ : 73864 14017 [V-794456]

■ Kothavalasa 338 Sq.yd North, East Facing, 11K / Sq.yd, 2 KM From Kothavalasa Bus Station, Opp : Z P Govt High School. Ph : 74167 83255, 80196 26583 [V-776924]

■ 2.30 లక్షలకే 100 గజాల శ్రీగంధం ఫాంలాండ్. 3.50 లక్షలకే 100 గజాల ఎర్ర చందనం ల్యాండ్. విశాఖ పరిసర ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలు (వుడా ప్లాట్స్) (గేటెడ్ కమ్యూనిటీ) అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్స్. ఫోన్: 63001 72408 [V-1848]

COMMERCIAL PLOT FOR LONG LEASE
Suitable for Gold Shop or Cloth Shop, North Facing, 3 Floors, 2700 Sft. Area, Near ABIDS Centre, Opp. to Police Circle, NARSIPATNAM
99593 65399

రేటు పెరగకముందే నిర్ణయం తీసుకోండి!
భోగాపురం (వైజాగ్) అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరలో, 180 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆనుకొని, VMRDA వారి అనుమతులతో అభివృద్ధి చేస్తున్న అద్భుతమైన లేఅవుట్‌లో చ॥ గ॥ కేవలం 16,000/- కే అందిస్తున్నాం, బ్యాంకు లోన్ సదుపాయం కలదు, మరిన్ని వివరాలకు సంప్రదించండి.
కలిదిండి గ్రూప్
88866 50203

■ వుడా & పంచాయతీ ప్లాట్స్ దేశపాత్రునిపాలెం ఐరువాడ లంకెలపాలెం 2500 నుండి 4500 మధ్యలో మరియు 45,000 నుండి అగ్రికల్చర్ ల్యాండ్ లభించును. ఫోన్ : 91542 33332 [V- 791065]

■ అచ్యుతాపురం – యలమంచిలి రోడ్ వెంకటపురం జంక్షన్ (అప్పారాయుడుపాలెం) 182 (N/W) 228 (S/E) కార్నర్ ఉడా బిట్స్ అమ్మకానికి కలదు. గజం : 8,000/-. ఫోన్: 96406 01538, 90926 88672 [V-776767]

■ పాపయ్యరాజుపాలెం, సుజాతనగర్ BRTS రోడ్‌కి 100 Mts. HP పెట్రోల్ బంక్ ఎదురుగా 93 గజాలు (14x60 డూప్లెక్స్ ప్లానింగ్) W/F స్థలం అమ్మకం, గజం 47,000/-. ఫోన్ : 85229 78149, 91333 42500 [V- 776926]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సవరవెల్లి హైవేకి దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో వుడా అప్రూవ్డ్ ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 63013 06593 [V- 5675]

■ Bheemili Nidigattu Harbour City VUDA Layout Beside 1000 / 500 Syds N/F, 30 Ft. Rd., Face, Farm land, Guest House Purpose, Plot Sale. Ph : 87591 99999 [V-2750]

■ Kapuluppada Beach Road Near Blue Marino Villas 1800, 1200 Syds VUDA Plots & Bhemili Nidigattu, 530 Syds Sale. Ph : 88229 09999 [V- 2739]

■ ఆనందపురం దగ్గర VUDA అప్రూవ్డ్ 130 మరియు 200 చ॥గ॥ 40 Ft. రోడ్లుతో వెంటనే ఇంటిని కట్టుకొనుటకు అనువైన స్థలాలు అమ్మబడును. సంప్ర : 94625 55999 [V- 2634]

■ VMRDA అప్రూవల్ లే అవుట్ INS కళింగకు అతి చేరువలో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ప్లాట్స్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 99516 11123 [V- 10468]

■ గాజువాక Y జంక్షన్ కమర్షియల్ 430 గ॥ 3 ఫ్లోర్స్, 186 గ॥ N/F, 220 గ॥ E/F, 167 గ॥ S/F, శ్రీనగర్ 110 గ॥ S/E కార్నర్, చినగంట్యాడ 266 గ॥ 351 గ॥ 35 ల॥కే ఇల్లు కలవు. SVR - 90008 15178 [V- 10438]

■ HMDA Final Approved Residential premium villa & Villa plots luxury bank approved gated community, entire Layout compound wall. 100 feet road facing with all amenities on Tellapur to Shankarpally main road, near Financial District, Hyderabad. Plot sizes 183 to 600 sq yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS only [HA-29401]

RENT / LEASE

■ 2 BHK / 1 BHK - 1000 Sft Group House 1st & 2nd Floor in ASR Nagar Seethammadhara. Cont : 98667 87281 (Pastor Samuel) [V- 775242]

SITE FOR SALE

■ విజయనగరం కొండకరకం విలేజ్‌లో విజయరాజు రెసిడెన్సిలో వుడా అప్రూవ్డ్ సైట్ 267 Sqyds & కంచరపాలెం హైవేను ఆనుకొని 100 Sqyds సైట్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 83091 67279 [V-794514]

TO - LET

■ Industrial shed with open space plot no:39 road no :10, for lease / rent beside piwa community hall, APIIC, pedagantyada. 9640521513 [G-6771]

■ MVP Colony Luxurious 3 BHK 2207 sft with 2 Car parking, well furnished east facing 4th floor Eden Gardens for rent. Ph : 92908 96302 [V- 1856]

■ 3 Strate Rooms phorshion, ordanary flooring, 1st floor, Batchlors / Vegitarain family only, Seethammapeta. Ph : 92960 57726 [V- 778131]

■ 1st Floor, 2nd Floor Each 1000 Sft. for Office, School, Coaching Center Gopalapatnam Petrol Bunk Jn. beside Gas Office. Ph : 92466 17000, 97003 67967 [V- 10428]

Services

BUSINESS OFFER

■ గ్రేట్ ఆపర్చునిటీ : మన ఇండియన్ కంపెనీ 3000 కోట్ల టర్నోవర్ చేసి ఇంటర్నేషనల్‌లో 30th ర్యాంక్‌లో ఉన్న కంపెనీ. ఈ రోజు ప్రపంచంలో పది దేశాల్లో ఉన్న కంపెనీ ఒక గ్రేట్ ఆపర్చునిటీ మనకి ఇవ్వనుంది. అవకాశం కోసం ఎదురు చూస్తున్న ప్రతి ఒక్కరు ఈ క్రింది మొబైల్ నెంబర్స్ సంప్రదించండి. ఫోన్ : 73307 05373, 63042 92330 [V- 794455]

■ ఇంటి నుండే PT/FT మీ పనికి ఆటకం లేకుండా పనిచేసుకుంటూ సంపాదించుకోండి. (విద్యార్థులు / ఉద్యోగస్తులు / నిరుద్యోగులు / రిటైర్డ్ పర్సన్స్ / గృహిణులు / వ్యాపారస్తులు. ఫోన్ : 94948 83671 [V- 775248]

■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4301]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794512]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794513]

OLD A/C BYING

■ More Value any onld A/C Buying 4000/- to 5000/- below 5 yr. Ac Buying 6000/- to 12,000/-. Scrap A/C Buying 2500-3000. All A/Cs Buying. Ph : 95509 53369 [V- 776932]

SOFA WORKS

■ KC HOME DECOR Sofa Repairs, Window Blinds, Head Boards, Maddilapalem, Vizag. Ph : 84999 22277 [V- 775236]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1829]

ఉత్తమ చికిత్స కేంద్రం
పైల్స్ ఫిస్టులా ఫిషర్స్ & వెరికోస్ వెయిన్స్
Dr. Y. రవికుమార్, MD (Homeo)
CMR సెంట్రల్ రోడ్, మద్దిలపాలెం, విశాఖపట్నం
77990 66789

TOURS & TRAVELS

■ ప్రతినెల బ్యాంకాక్ ట్రిప్ : 5000/– చెల్లింది బ్యాంకాక్ & పట్టాయా వెళ్లి ఎంజాయ్ చేయండి. మిగతా సొమ్ము వాయిదాల పద్ధతిలో చెల్లించండి. 9440142454, 9440142464 [G-6768]

Wanted

■ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటలు డ్యూటీ, 26 రోజులకి జీతం : 12,500/- PF + ESI కలదు. ఫోన్ : 99488 42054, 80197 26164 [V-1841]

■ జనతామార్ట్ : 399/–తో అద్భుత అవకాశం. ఆరోగ్యంతో పాటు ఆదాయం. 18 సం॥లు దాటిన వారందరికి అవకాశం. ఫోన్ : 89196 12953, 92467 59659, 94914 56418 [V-1850]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 7815811791 [G-785894]

■ Wanted Experienced IIT Incharges, Computer Operators, Eduhunt IIT Academy, Akkayyapalem, VSP. Send UR Resume to Ph : 99636 72015 [V- 1860]

■ Wanted Teachers to Teach English, Physics, Biology & Social for Classes 6th to 10th (EM) Qualified & Exp. Teachers are preferable. Sal : 15,000/- to 20,000/- Contact : Sri Gayatri Vidyanilayam, Maddilapalem, Behind RTC Depo. Madhurawada, Near Ujwala Hospital. Ph : 92466 12798, 92467 42789 [V- 36468]

■ Wanted Teachers to Teach all Subjects for classes Nursery to 5th (E.M) Qualified & Exp. Teachers are preferable. Sal : 12,000/- to 16,000/- interview : Sunday & All Working days between 9 AM to 4 PM. Contact : Sri Gayatri Vidyanilayam, Maddilapalem, Behind RTC Depo. MVP Colony, Sector -3. Madhurawada, Near Ujwala Hospital. Ph : 92466 12798, 92467 42789 [V- 36469]

■ Wanted Lady Receptionist, to Work in an Educational Institution. Contact : 81069 20102 [V-1852]

■ Office Admin (F), Telecallers (F), Office Boy (M), for Reputed Bank (DSA) Qlf : Inter & Above, Salary : Fixed. Ph : 98660 77809 [V- 2810]

■ Wanted BDS Doctor & Indo Dentist Working at Yelamanchili. Cont : 93463 37891, 98885 03666 [V- 2747]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd. VRS, టీచర్స్ కావలెను. F/P టైం, శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 98482 27077 [V- 2341]

■ Exp. Teacher for Social / Hindi to Teach Classes from VI to X Tinytots High School Dwarakanagar. Ph : 92474 33347, 94401 56628 [V- 4317]

■ NAD (Naval Armament Depot) Skilled Tradesman's Post Classes conducting for Electronics Fitter Torpedo Fitter, Ammunition Fitter. Ph : 82474 31698 [V- 5901]

■ Electrical & Electronics Practicals & projects training for, EEE, ECE, B.Tech. Diploma EM-ITI. Ph : 82828 26379 [V- 5902]

■ Wanted Telecallers (Female) for Digital Media Company. Qlf : Any Degree / B.Tech, Age : 23 to 30 yrs, Exp. Min. One Yrs. Sal : 10K to 20 K + Incentives. Sheelanagar - 70322 38881 [V- 794511]

■ Urgent Required : Receptionist (F), Lab technicians (MLT), Sampath Medi Care, Sriharipuram, Coromandal Bus Stop. Cont : 90327 81973 [V- 794457]

■ Required Female Telecaller cum System Operator for 1 FB Akkayyapalem. Fixed Salary + Incentives. Cont : 99087 37571 [V- 776930]

■ Wanted Female Candidates For Back Office : Degree Pass (or) Fail. Contact : MVS Jewel Park, Ramatalkies Road, Vizag. Ph : 93915 66555 [V-17707]

■ GNM, ANM, MPHW, కుక్స్, వార్డ్ బాయ్స్, ఆయాలు, బెడ్‌సైడ్ అటెండర్స్, హెల్పర్స్ , వంట / టిఫిన్ మాస్టర్ కావలెను. @ వైజాగ్. వసతి + జీతం : 10–20వేలు. ఫోన్ : 92485 14644 [V-4200]

■ SBI Life లో అడ్వైజర్ / సేల్స్ మేనేజర్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th - డిగ్రీ & Govt. & Pvt., Rtd., ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్ వైఫ్స్, Ex. సర్వీస్ మెన్స్ సంప్ర. PM : 30k - 50k. ఫోన్ : 90522 16662 [V-1856]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V- 2300]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్ బాయ్స్ (M), హౌస్‌కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 2321]

■ Wanted Lady Experienced and Trained Teachers to Teach English & Hindi & Social for VI to X. Pls Cont with in a Week. Ph : 94934 28521, 94901 32005 [V- 794501]

■ Wanted Accountant M/F Tyre Sales and Services company. Location : Vellanki, Anandapuram. Ph : 96663 69198, 90597 29198 [V- 5688]

■ విశాఖపట్నం పోర్ట్‌లో పనిచేయుటకు చదువుకున్న సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, జీతం : 11,000/- నుండి 12,000/-. ఫోన్ : 90142 40367, 83093 64893 [V-6124]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సూపర్‌వైజర్‌లు మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఫోన్ : 93812 41188 [V-2763]

■ Training & 100% Job. Assistance on any Software Developer open New Batches. C, Fullstack JAVA, Python etc. Qlf : Any Graduation. Ph : 63099 99191 [V-2749]

■ Wanted Sales / Marketing Representative Salary : 10k + Ince. Age : 20 to 30 Yrs (M/F) Qlf : Good Communication, Location : Poorna Market. Ph : 99669 66099 [V-10502]

■ విశాఖపట్నంలో ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ వర్కర్స్ కావలెను. (Male) Qul: No Qualification. ✆ 8341024265, 9347017891 [G-785910]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ మా కంపెనీలో పనిచేయడానికి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మీ మండలంలో ఉంటూ మా కంపెనీ గురించి మార్కెటింగ్ చేయవలెను.జీతం:12-15వేలు,ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్ కలవు.అర్హత:ఇంటర్ మీడియట్, ఫోన్: 9381848549 [G-552]

■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 90807 77509, 80770 30288 [HA-1436]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K. విజయవాడ ఫోన్ : 9640528899 / 9640648899 [HA-99]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్ 9391036931, 9246585901 [HA-10733]

■ ద్వారకానగర్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీకి పనిచేయుటకు డ్రైవర్ కావలెను. 3 సంవత్సరాల పైన అనుభవం కలిగి ఉండవలెను. జీతం: 15,000/ ఆసక్తిగల వారు సంప్ర: 99480 59333 [HA-893]

■ మా కంపెనీ నందు మీ ఇంటి వద్ద నుండి పనిచేయుటకు పార్ట్‌టైం/ ఫుల్ టైం టెలికాలర్స్ మరియు టీం లీడర్స్ వెంటనే కావలెను. జీతం: 16,000 నుండి 18,000, అర్హత:10th+ఫోన్: 9059200742, 8886821363 [HA-113]

■ Communication Skill trainers. Qly:Any UG/PG, Age : Below 30Years, Sal: 15k-25k Send CV to hr.zealcareers@gmail.com. Contact :95333 83800, 97005 52483. [P-1233671]

■ ప్రకాశం జిల్లా, ఒంగోలులో నారాయణ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. Q: 10th - MBA జీతం + కమీషన్, భోజనం + ఫ్రీ రూమ్‌కలదు. ✆ 63046 42825, 77807 51944 [O-787138]

తాజా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

రేపటి నుంచి గడప గడపకు

కశింకోట : మండలంలో మే నెల 1 నుంచి నాలుగు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. మొదటి రోజు జమాదులపాలెం, 2న తేగాడ, 3,4 తేదీల్లో పేరంటాలపాలెం గ్రామాల్లో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రూపొందించిన కరపత్రాలను అందజేయనున్నారన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

అనకాపల్లి టౌన్: జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ సమితి శనివారం 2023-24 సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష జిల్లాలోని 15 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగిందని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ చెప్పారు. 3,314 మంది విద్యార్థులకుగాను 3,023 మంది హాజరయ్యారని తెలిపారు.

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

అనకాపల్లి రూరల్ : ప్రభుత్వాస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ హేమంత్ సూచించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో శాఖ వార్షిక పనితీరుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మాతా శిశు మరణాలు, హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యం,10-19 యుక్త వయసు బాలికల్లో ఎనీమియా ప్రభావం, సుఖ ప్రసవాలు, పుట్టిన శిశువుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవంతం చేయాలని చెప్పారు.

వైఎస్సార్ కంటి వెలుగు రోగులకు వరం



కళ్లజోడు అందిస్తున్న సర్పంచ్ పెంటయ్యనాయుడు

అనకాపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు పథకం రోగులకు వరం లాంటిదని తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు అన్నారు. గ్రామంలోని గుండాల వీధి ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని రోగులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

తాళ్లపాలెంలో టీటీడీ ఆలయం నిర్మించాలి

కశింకోట : తాళ్లపాలెంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని, సచివాలయ కన్వీనర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి లగిశెట్టి గణేష్ కోరారు. ఈ మేరకు «జగనన్నే మా భవిష్యత్» కార్యక్రమంలో పాల్గొనడానికి తాళ్లపాలెం వచ్చిన సందర్భంగా టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని శుక్రవారం రాత్రి కలిసి ఆలయ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు చక్కని స్పందన

- మళ్లీ జగనే సీఎం కావాలని కోరుతున్న జనం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న దంతులూరి దిలీప్‌కుమార్

అనకాపల్లిటౌన్ : 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది పార్టీ అభిమానులు కోటి 45 లక్షల కుటుంబాలను సందర్శించి ప్రభుత్వ పాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ చెప్పారు. స్థానిక రింగ్‌రోడ్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అధ్యక్షతన శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కోటి పది లక్షల మంది 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వడం ద్వారా నేరుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సీఎం జగన్ పాలన కాలవాలని కోరుకుంటున్నట్టు ఆయన చెప్పారు. నియోజకవర్గంలో 91.90 శాతం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు తమ పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేవారని, జగన్ పాలనలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు ఒక్క రూపాయి అవినీతి లేకుండా అందుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 29వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమం ఒకపెద్ద ఉద్యమంలా జరిగిందన్నారు. రాష్ట్రంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వలంటీర్ వ్యవస్థ ద్వారా సకాలంలో అందజేయడం జరిగిందన్నారు. మే 3న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి భోగాపురం విమానాశ్రయం శంకుస్థాపనకు వస్తున్నట్టు ఆయన చెప్పారు. అక్కడ కార్యక్రమాలు స్వయంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో 26 వేల గడపలను సందర్శించగా 23వేల కుటుంబాలు సీఎం జగన్‌పాలనపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ, మండల సచివాలయాలు కన్వీనర్ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో 85,200 గడపలకుగాను 78,354 గడపల్లో జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం జరిగిందన్నారు. ప్రభుత్వం పుస్తక రూపంలో ఇచ్చిన 5 ప్రశ్నలను ప్రతి కుటుంబానికి వెళ్లి అడగగా మంచి స్పందనతో ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు తెలిపారు. కొన్ని కుటుంబాలు గత టీడీపీ పాలకులు సంక్షేమ పథకాల కోసం తీవ్ర ఇబ్బందులు పెట్టేవారని, జగన్ పాలనలో అర్హుత కలిగి ప్రతి వ్యక్తికి సుమారుగా లక్ష నుంచి లక్షా యాభై వేలు వరకు లబ్ధి పొందారన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ మాట్లాడుతూ జగనన్నే మా భవిషత్తు కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం పెరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, నాయకులు సకాల గోవింద్, బుద్దరాజు, గైపూర్ రాజు, కోన ఉమా, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి

- అనకాపల్లి డీఎస్పీగా సుబ్బారావు బాధ్యతల స్వీకరణ



అనకాపల్లి టౌన్: అనకాపల్లి డీఎస్పీగా వి.సుబ్బారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లో 1995లో ఆయన ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరారు. విజయవాడ, ఏలూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించి పదోన్నతులు పొందారు. సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీంతోపాటు విజయవాడ సర్కిల్ పరిధిలో ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా అనకాపల్లి డీఎస్పీగా ఇక్కడ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు దిగువస్థాయి సిబ్బంది, స్థానికుల సహకారం తీసుకుంటామని తెలిపారు. గంజాయి రవాణా నిర్మూలనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. క్రికెట్ బెట్టింగ్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఒక టీమ్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. విజయవాడలో మూడేళ్లపాటు ట్రాఫిక్‌లో విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే దగ్గరలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అయితే ఇక్కడ విధులు నిర్వహించిన డీఎస్పీ బి.సునీల్ విశాఖ క్రైం విభాగానికి బదిలీపై వెళ్లారు.

నవోదయ పరీక్షకు 688 మంది హాజరు



కశింకోటలోని బాలికల హైస్కూలు నుంచి నవోదయ పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

కశింకోట: కశింకోటలోని మూడు స్కూళ్లలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జాన్స్ స్కూళ్లలో నిర్వహించిన పరీక్షకు 688 మంది హాజరయ్యారు. మొత్తం 768 మంది హాజరు కావలసి ఉండగా 80 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దరఖాస్తు చేసిన విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. వారు పరీక్ష రాసి వచ్చే వరకు తల్లిదండ్రులు, సహాయకులు కేంద్రాల బయట నిరీక్షించారు. విద్యార్థులు వచ్చాక వారితో కలిసి ఆటోలు, బైకులు, బస్సుల్లో గమ్యాలకు తరలి వెళ్లారు.

వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో నాణ్యమైన వైద్యం



ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్: వైఎస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేదలకు నాణ్యత గల వైద్యం అందుతోందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. గవరపాలెం అరుంధతీనగర్‌లో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ కేంద్రం పనులు 100 శాతం పూర్తయ్యాయని, . త్వరలోనే దీనిని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో 80, 81వవార్డుల ఇన్‌చార్జిలు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

నెలరోజుల పాటు వేసవి శిక్షణ తరగతులు..

విద్యార్థులు కళల పట్ల ఉన్న అభిరుచిని పెంపొందించుకోవాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక జార్జి క్లబ్ ఎదురుగా కల్యాణి అకాడమి ఆఫ్ ఆర్ట్స్‌లో మే 1 నుంచి 30వ తేదీ వరకు జరిగే వేసవి శిక్షణ తరగతుల గోడపత్రికను శనివారం ఆయన ఆవిష్కరించారు. అకాడమి కరస్పాండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ఫీజు రాయితీ



ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

అనకాపల్లి రూరల్: ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులకు తర్వాత విద్యా సంవత్సరంలో కళాశాలకు చెల్లించవలసిన ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్టు కళాశాల యాజమాన్యం శనివారం ప్రకటించింది. ఈ మేరకు కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో అధ్యక్షుడు కొల్లూరు ఎస్ఎస్ మంగరాజు, కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను వారు జ్ఞాపికలతో సత్కరించారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎస్.నూకరత్నం 957 మార్కులు, పి.స్వామి హరీష్ 933 మార్కులు, బైపీసీ గ్రూపులో రేణుక 879మార్కులు,సీఇసీ గ్రూపులో లెక్కల భారతి 801, ప్రథమ సంవత్సరం విద్యార్థి బి.రమణ ఎంపీసీ గ్రూపులో 454 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేశ్వర్రావు,సూపరింటెండెంట్ అనూరాధ, లెఫ్టినెంట్ మూర్తి, కెప్టెన్ జగదీష్ పాల్గొన్నారు.

కార్మిక నేత సత్యనారాయణకు ఘన నివాళులు

తుమ్మపాల: పట్టణంలో గాంధీమార్కెట్ వర్క్‌మ్యాన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్మిక నాయకుడు కామ్రేడ్ మళ్ల సత్యనారాయణ సంస్మరణ సభ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. 14 సంఘాలకు అధ్యక్షుడిగా కార్మికుల కొరకు మళ్ల సత్యనారాయణ చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పెంటకోట వెంకటశివ అప్పారావు, కోశాధికారి శివ అప్పారావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇళ్లకు హాస్టల్ విద్యార్థులు

కశింకోట: మండలంలోని వసతి గృహాలు, స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు వేసవి సెలవులు ఇవ్వడంతో శనివారం తమ ఇళ్లకు ఉత్సాహంగా తరలి వెళ్లారు. సమగ్ర బాలికల వసతి గృహం, బీసీ వసతి గృహం, బాల సదనం, తేగాడలోని ఆదర్శ పాఠశాల, తాళ్లపాలెంలోని బాలికల గురుకుల పాఠశాల ల్లో వసతి గృహాల్లో ఉంటూ విద్యార్థులు చదువుతున్నారు. జూన్ 12 వరకు వేసవి సెలవు లు ఇవ్వడంతోఉత్సాహంగా విద్యార్థులు వసతి గృహాలను ఖాళీ చేసి గ్రామాలకు తరలి వెళ్లారు.

బ్యాటరీ దుకాణంలో చోరీ

అనకాపల్లిటౌన్ :పూడిమడక రహదారిలో బ్యాటరీ దుకాణంలో చోరీ జరిగిందని పట్టణ క్రైం ఎస్ఐ సింహాచలం తెలిపారు. శుక్రవారం రాత్రి దుకాణం మూసివేసి యజమాని చంద్రరావు వెళ్లిపోగా గుర్తు తెలియని వ్యక్తులు దుకాణం పైకప్పు తొలగించి చొరబడి రూ.లక్షా 20వేలు కాజేశారని ఎస్ఐ చెప్పారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఉద్యోగుల న్యాయమైన హక్కులు కాపాడాలి

తుమ్మపాల : ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీజేఏసీ అమరావతి పిలుపు మేరకు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సచివాలయ ఉద్యోగులు ధర్నా చేశారు. సచివాలయ ఉద్యోగుల జాయినింగ్ తేదీ నుంచి సర్వీసును లెక్కలోకి తీసుకుని ప్రమోషన్ల జాబితా పెట్టాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి సెలవులు ప్రకటించినప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని, డిజిటల్ అసిస్టెంట్లపై పని వత్తిడి తగ్గించాలని, మహిళా కార్యదర్శులకు విధుల పట్ల స్పష్టత, ప్రభుత్వ ఉద్యోగుల వలే సచివాలయ ఉద్యోగులకు అన్ని రాయితీలు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

రేపు ఉద్యోగ విజయోత్సవం

తుమ్మపాల : అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (రేబాక)లో ఈ నెల 1వ తేదీన ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విచ్చేసి ప్రారంభిస్తారన్నారు. కళాశాల నుంచి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులు పాల్గొంటారన్నారు.

పౌరహక్కులపై అవగాహన అవసరం

అనకాపల్లి రూరల్ : పౌరహక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అనకాపల్లి తహసీల్దార్ గంగాధర్రావు అన్నారు.శనివారం మెట్టపాలెం గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం జరిగింది. దీనికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ పౌరహక్కులను తెలియజేసేందుకు ఇలాంటి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. సమావేశానికి హాజరైన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రేబాక మధుబాబు మాట్లాడుతూ ప్రతి నెలలో చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వసతి గృహ సంక్షేమాధికారి ఓ రామయ్య, వీఆర్ఏ ప్రసాద్,రమణ, ప్రవీణ్, మాతా కుమారి పాల్గొన్నారు.

మూడు ఇసుక లారీలు స్వాధీనం

అనకాపల్లిటౌన్: గ్రావెల్, ఇసుక తరలిస్తున్న మూడు లారీలను స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ ఎస్ఐ నరసింగరావు చెప్పారు. వెంకుపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలు, శనివారం ఇసుక తరలిస్తున్న మరో లారీని శనివారం పట్టుకొని ఏడీ మైన్స్‌కు అప్పగించినట్లు ఎస్ఐ చెప్పారు.

క్రీడలతో మానసికోల్లాసం

అనకాపల్లిటౌన్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని 81వవార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య అన్నారు. జార్జిక్లబ్ ఆవరణలో ఉత్తరాంధ్ర, ఈస్ట్ అండ్ వెస్ట్‌గోదావరి జిల్లాల మధ్య జరిగే టెన్నిస్ పోటీల జట్లను శనివారం రాత్రి ఆమె పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా కోటా ద్వారా ఉద్యోగాలు సాధించవచ్చని పేర్కొన్నారు. వార్డు ఇన్‌చార్జి పీలా రాంబాబు, క్లబ్ కార్యదర్శి మళ్ల చంద్రశేఖర్, సభ్యులు రవికుమార్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

చురుగ్గా రోడ్డు పనులు

కశింకోట : కశింకోట వద్ద కనక మహాలక్ష్మి ఆలయం నుంచి జాతీయ రహదారి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీనిలో భాగంగా కంకర మట్టి వేసి చదును చదును చేశారు. దీన్ని తారు రోడ్డుగా నిర్మించనున్నారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమకూర్చిన నిధులతో నిర్మిస్తున్నామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు.

10 వాహనాలు వేలం

అనకాపల్లి రూరల్ : వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ 10 ద్విచక్ర వాహనాలకు శనివారం వేలం పాట నిర్వహించారు. స్థానిక సెబ్ కార్యాలయం ఆవరణలో ఎక్సైజ్ ఏఈఎస్ రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాల వేలం జరిగింది. మొత్తం 10 వాహనాలకు రవాణాశాఖ అధికారులు రూ.92 వేల ధర నిర్ణయించగా వేలం పాటలో రూ.1,03,200 ధర వచ్చింది. దీనికి 18 శాతం జీఎస్టీ రూ.18576 వసూలు చేసినట్టు అనకాపల్లి ఎక్సైజ్ సీఐ అనూరాధ తెలిపారు.

బీసీల ఐక్యతను దెబ్బ తీసేందుకు కుట్ర

అనకాపల్లి రూరల్ : బీసీల ఐక్యతను దెబ్బ తీసేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని జిల్లా అధ్యక్షుడు బంధం వెంకట రమణ ఆరోపించారు. శనివారం అనకాపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వారి కుటిల ప్రయత్నాలను ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరణికాన సాయినాధరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పలరాజు, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు పాల్గొన్నారు.

నేడు కేటీపాలెం పాఠశాల వార్షికోత్సవం

అనకాపల్లిటౌన్ : మండలంలో కొత్త తలారివానిపాలెం ప్రాథమిక పాఠశాల 58 వార్షికోత్సవం ఈనెల 30న నిర్వహిస్తున్నట్టు పాఠశాల హెచ్ఎం రెడ్డి నారాయణరావు శనివారం పేర్కొన్నారు. ఆరోజు సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.